కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 11, నవంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ఖమ్మంలో

# యువోత్సాహం

- తుమ్మలకు మద్దతుగా భారీ ర్యాలీ
- వైరా రోడ్డులో మార్మోగిన జై తుమ్మల, జై కూరపాటి నినాదాలు
- భారీగా పాల్గొన్న యువం సభ్యులు
- భారీ కేక్ కట్ చేసి, గజమాలతో సత్కరించిన డా.కూరపాటి ప్రదీప్
- మీ ప్రేమను మరువబోనని తుమ్మల హామీ..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నా గెలుపు కోసం ఇంత మంది యువతను ఐక్యం చేయటమే కాకుండా ఒక మంచి కమిట్ మెంట్‌తో పనిచేసిన డా.కూరపాటి ప్రదీప్ గారి సహకారాన్ని నా జీవితంలో మర్చిపోను అని మాజీ మంత్రి, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు గెలుపు కోరుతూ యువం ఫౌండేషన్ చైర్మన్ డా.ప్రదీప్ కూరపాటి ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలో వందలాది మంది యువత భారీ ర్యాలీ నిర్వహించారు.. వందలాది మంది యువత జై తుమ్మల, జై కాంగ్రెస్ నినాదాలతో ఖమ్మం నగర వీధులు మార్మోగిపోయాయి. ఈ సందర్భంగా జరిగిన యువం





ఆత్మీయ సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నా రాజకీయ జీవితంలో ఒక డాక్టర్ ఇంత మంచి కమిట్ మెంట్‌గా పనిచేయడం మిగతా 2లో..



## ఎన్ని కుట్రలు పన్నినా పాలేరులో బీఆర్ఎస్ గెలుపు ఖాయం: కందాల

పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తల్లంపాడు గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ గారి కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్‌కు బిగ్‌షాక్..!

- మాజీ మంత్రి సంభాని సహా బీఆర్ఎస్‌లో చేరిన పలువురు ప్రముఖులు
- సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్న నేతలు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

మాజీ మంత్రి, టీపీసీసీ ముఖ్య నేత సంభాని చంద్రశేఖర్ సహా ఖమ్మం జిల్లా కు చెందిన పలువురు నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య, కొత్తగూడెం, సత్తుపల్లి, వైరా, ఇల్లందు నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలు ఎడవల్లి కృష్ణ, కోటూరి మానవతా రాయ్, డాక్టర్ రాంచందర్ నాయక్, మడత వెంకట్ గౌడ్ లకు కేసీఆర్ ఎర్రవల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దగ్గరుండి మరీ నేతలందరినీ పార్టీలో చేర్పించారు. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతున్న బీఆర్ఎస్ పార్టీని మరింత మిగతా 2లో..

## ఖమ్మంలో
# యువోత్సాహం



(మొదటి పేజీ తరువాయి..)
చూడలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలుగా యువతకు ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేని అసమర్ధ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తుమ్మల మండిపడ్డారు. ఒక దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది ఒక్క యువత వల్లనే సాధ్యమని అన్నారు. లక్షలాది మంది నిరుద్యోగుల్కైన యువత ఉద్యోగాల కోసం పరీక్షలు రాస్తే అడ్డగోలుగా



రద్దుచేసుకున్న దుర్మార్గపు ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వ మని అన్నారు. యువత ఖమ్మంలో ఉక్కు పిడికిలి బిగించి ఇక్కడి అరాచక, అవినీతి, అక్రమ పాలన సాగిస్తున్నవారి ఆటలు కట్టించాలన్నారు. యువ శక్తి కొండలను పిండి చేయగలదన్నారు. అనంతరం భారీ కేక్ కట్‌చేసి, తుమ్మల, డా.ప్రదీప్‌కుమార్, కమర్తపు మురళిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కార్పొరేటర్ కమర్తపు మురళి, కూరపాటి సందీప్ కుమార్, మహ్మద్ అశ్రిఫ్, యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చౌదరి, కుక్కల మహేష్, రాజా, వందలాది మంది యువత పాల్గొన్నారు.



## 58వ డివిజన్‌లో జోరుగా
# కాంగ్రెస్ ప్రచారం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్ రాపర్తి నగర్ లో పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి తిరుగుతూ డప్పు వాయిద్యంతో జోరుగా ప్రచారం చేపట్టారు. డివిజన్ లోని ఓటర్ లకు గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గూర్చి,ప్రస్తుత అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి వివరిస్తూ ప్రచారంలో జోష్ పెంచారు. ఈ ప్రచారంలో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ 6 స్కిం ల గూర్చి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ తోటకూరి శివయ్య, బూత్ కమిటీ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఉపేందర్ రెడ్డి, ఎస్.వి.చారి, వాలబోయిన వెంకటేశ్వర్లు, నల్లమల్ల వేణు, భట్టు గోపి, హనుమంతు, కరీంసా, బుర్రి వెంకటేశ్వర్లు, రామాచారి, ఏటూకూరి రాజేంద్రప్రసాద్, ఆశయ్య, శ్రీకాంత్, బేబీ, కరాటే వేణు, జగన్, సుధాకర్, సాయి, స్వర్ణ గణేష్ పాల్గొన్నారు.





## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన
# ఎన్నికల అబ్జర్వర్..

**కెరటం న్యూస్ నవంబర్ 10 దుమ్ముగూడెం :** మరి కొద్ది రోజులలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ బూత్ లలో ఏర్పాట్లు పరిశీలించేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ జి గణేష్ ఐఏఎస్ శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో పలు పోలింగ్ బూతులను పరిశీలించారు ఈ పరిశీలనలో భాగంగా తూరి బాకా నర్సాపురం డబ్ల్యూ ఎల్ రేగుబెల్లి దుమ్ముగూడెం ప్రగల్లపల్లి ఎన్నికల పోలింగ్ బూతులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా పోలింగ్ బూత్ లలో విద్యుత్ సౌకర్యం గదులు ఏర్పాటు వికలాంగులకు నడిచేందుకు వీలుగా ర్యాంపులు మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు సరిగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు ఓటింగ్ సమయంలో ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ ఎంపీడీవో ముత్యాలరావు ఎస్సై గణేష్ గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌కు
# బిగ్‌షాక్..!

(మొదటి పేజీ తరువాయి..)
బలోపేతం చేయడం కోసమే తామంతా పార్టీ లో చేరుతున్నామని వారంతా ప్రకటించారు. పార్టీలో చేరిన నాయకులందరి సేవలు వినియోగించుకోవాలని సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లా నేతలకు సూచించారు. అంతకు ముందు వీరందరి నీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రగతిభవన్ కు పిలిపించుకుని పార్టీలోకి ఆహ్వానిస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు వచ్చిన ముఖ్య అనుచరులకు కేటీఆర్ స్వయంగా గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన నేతలందరికీ ఎంపీ రవిచంద్ర స్వాగతం పలుకుతూ.. కృతజ్ఞతలు తెలిపారు. వీరి చేరికకు బీఆర్ఎస్ జిల్లా ముఖ్య నేతలంతా సమిష్టిగా కృషి చేసామని రవిచంద్ర ప్రకటించారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, బానోత్ హరిప్రియా నాయక్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.









# 78 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం

- నెల రోజుల్లో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర దశా దిశ నిర్దేశించేదిగా ఉండాలి
- మధిర సమగ్ర అభివృద్ధి నా ధ్యేయం
- మధిరలో జోరుగా భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం
- భట్టి విక్రమార్క గారికి జై కొడుతున్న మధిర ప్రజలు
- జన సునామితో నామినేషన్ దాఖలు చేయడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత పెరిగిన జోష్..
- మధిరలో కాంగ్రెస్ జోరు ముందు బేజారవుతున్న కారు
- మధిర పట్టణంలో గడపగడపకు ప్రచారం చేస్తున్న సీఎల్పీ నేత భట్టి
- ఎన్నికల ప్రచారంలో భట్టిని హక్కున చేర్చుకుంటున్న మధిర ప్రజలు
- కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఓటర్లకు వివరిస్తున్న భట్టి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్ సునామీగా వస్తున్నదని, 78 అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తదనీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆ ప్రభుత్వ ఏర్పాటులో మధిర దశా దిశ నిర్దేశించేదిగా ఉండటానికి తనను నాలుగోసారి ఎమ్మెల్యేగా దీవించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధిర పట్టణంలోని నందిగామ, కళామందిర్ %=శ్రీుం%, మెయిన్ రోడ్డు, రాయపట్నం సెంటర్లో ని షాప్ టు షాప్ ప్రచారం నిర్వహించారు. ప్రతి దుకాణం యజమాని, కస్టమర్లు మరియు బాటసారులను కలుసుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్ లో రోడ్డు పక్కన ఉన్న స్ట్రీట్ వెండర్స్ వద్దకు వెళ్లి వారి యోగ క్షేమాలు అడిగి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు ఉదయం మధిర చెరువు కట్టపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మార్నింగ్ వాక్ ప్రచారం చేశారు. మార్నింగ్ వాకర్స్, స్విమ్మర్స్ తో సమావేశమయ్యారు ఈ సందర్భంగా వారు భట్టి విక్రమార్క గారికి పూలమాలవేసి శాలువా కప్పి ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంపద ప్రజలకు పంచాలని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. మధిర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, మధిరలో చెరువులను టూరిజం హబ్ గా తీర్చిదిద్దడంతో పాటు మత్స్య అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు ఫాస్ట్ గ్రోయింగ్ సిటీగా మధిరను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రానున్న ఐదేళ్లు పనిచేస్తానని చెప్పారు. మధిరకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడానికి మాస్టర్ ప్రణాళికను రూపొందించానని, మధిరను సుందరమైన పట్టణంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. పత్తి, మిర్చి, వరి, పసుపు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. మధిర బిడ్డగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల గౌరవాన్ని పెంచానే తప్ప ఎక్కడ తగ్గించలేదన్నారు. మధిర ప్రజల బలం, ఓటర్ల ఆశీర్వాదం వల్లనే సీఎల్పీ లీడర్ గా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణలో పీపుల్స్ ప్రభుత్వం రావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశానని చెప్పారు. ఓటు వేసిన మధిర ప్రజలు తలదించుకునేలా చిల్లర మల్లర రాజకీయాలు ఎన్నడు తాను చేయలేదని, మధిర ప్రజలు తల ఎత్తుకొని చూసేలా, నిత్యం పతాక శీర్షికలో ఉండే విధంగా ప్రతిపక్ష నాయకుడిగా చట్ట సభలో ప్రజల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నించి, ప్రభుత్వం మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేసినట్లు వివరించారు.





# పువ్వాడకు పలువురు వైద్యుల మద్దతు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరం 44వ డివిజన్ నందు సృజన ఆసుపత్రి, పీఎన్ వీ ఎస్ వీ హాస్పిటల్ సంయుక్త అధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గారు పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నేడు వైద్య రంగంలో చాలా ముందుకు వెళ్తుందని ఒకప్పటితో పోల్చితే నేడు పేదలకు వైద్యం అద్భుతంగా అందుతుందన్నారు. సామాన్యులకు సైతం హైద్రబాద్ తరహాలో అన్ని సూపర్ స్పెషాలిటీ స్థాయి చికిత్సలు అందుబాటులోకి తేవడానికి నేను చేసిన కృషి మీకు తెలుసునని అన్నారు.



అదే విధంగా ఇక్కడ అనేక హాస్పిటల్స్ రావడానికి ప్రధాన కారణం ఇక్కడ జరిగిన అభివృద్ధి, అందుకు కావల్సిన అన్ని వసతులు, సౌకర్యాల కల్పన అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సామాన్యులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో అధినిక వైద్య చికిత్సలు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో పని చేసిందని వివరించారు. మన ఖమ్మం మరింత అభివృద్ధి కావాలని అంటే మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నానని అన్నారు. సమావేశంలో వైద్యులు డా పీఎన్ వీ ఎస్ వీ ప్రసాద్(ఆర్థో ), డాగురునాథ్ రావు (యురాలజిస్ట్), డాసంధ్యా రాణి, డా శ్రీ లక్ష్మణ, నాయకులు శీలంశెట్టి వీరభద్రం, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ప్రాణదాతలైన డాక్టర్లు రోడ్డెక్కడం జిల్లాకే అవమానం



- పాలకుల అవినీతి, అక్రమానికి మచ్చుతునక ఈ ఘటనలు
- వైద్యులపై దాడులు హేయమైన చర్య
- 40ఏండ్లలో వైద్యులు ఇలా ఆవేదన చెందడం మొదటిసారి చూస్తున్నా..
- ఖమ్మం ప్రయివేటు వైద్యరంగానికి గొప్ప చరిత్ర ఉంది..
- మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది..
- ఖమ్మం జిల్లా ప్రయివేటు వైద్యుల ఆత్మీయ సమావేశంలో తుమ్మల, పొంగులేటి..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**గత చరిత్రలో ఏ నాడూ** కనీవినీ ఎరుగని రీతిలో కనీసం ఊహకు కూడా అందని విధంగా తమ ప్లాట్లు ఆక్రమిం చారనీ, తమను బెదిరిస్తున్నారనీ, తమపై అకారణంగా దాడులకు పాల్పడుతున్నారనీ, హాస్పిటల్స్ పర్మిషన్ ఇవ్వాలన్నా ఇబ్బందులు పెడుతున్నారనీ, వివిధ రకాల సమస్యలతో ప్రాణదాతల్కైన డాక్టర్లు ఇలా బజారుకెక్కి అడుక్కునేలా చేశారంటే ఇది పాలకుల అవినీతి, అక్రమాలకు పరాకాష్ట అనీ, ఇలాంటి ఘటనలకు తావులేకుండా రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రయివేటు వైద్యులకు అండగా ఉంటుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి  పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైద్యులకు అభయం ఇచ్చారు. ఖమ్మం జిల్లా ప్రయివేటు వైద్యులు, వైద్య రంగంలోని అనుబంధ విభాగాల ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో గురువారం రాత్రి తుమ్మల, పొంగులేటికి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వందలాది మంది పాల్గొన్న ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు ఫోరం రాష్ట్ర నాయకులు, ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు డా.కేవీ కృష్ణారావు అధ్యక్షత వహించారు. తొలుత కేవీ కష్ణారావు మాట్లాడుతూ...ఖమ్మంలో ప్రయివేటు వైద్యులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్యులు రోడ్డున పడ్డారని అన్నారు. ఒక్క డాక్టర్లే కాకుండా సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు సైతం అన్యాయానికి గురై బాధితులుగా మారారని అన్నారు. చైతన్య వంతంగా ఎంతో ప్రభావవంతమైన ఖమ్మం జిల్లాలో ఇలాంటి ఘటనలు చాలా దురదృష్టకరమన్నారు.

## డాక్టర్ల స్థలాలు ఆక్రమించడం హేయమైన చర్య..తుమ్మల

**ఖమ్మం జిల్లా ప్రయివేటు** వైద్య రంగానికి గొప్ప చరిత్ర ఉందనీ, ప్రాణదాతల్కైన వైద్యులు తమ భూములు ఆక్రమించారని రోడ్డెక్కడం, ఆవేదన చెందడం ఖమ్మం జిల్లా కే అవమాన మని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలో పలువురు సీనియర్ వైద్యులు కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను, భూములను ఆక్రమించడం దుర్మార్గమైన చర్య అని తుమ్మల అన్నారు. ఖమ్మంలో కాన్సర్ హాస్పిటల్‌ను స్థాపించాలని కొందరు డాక్టర్లు నిర్ణయిం చుకుంటే వారిని బెదిరించడం ఖమ్మంలోని పాలకుల అవినీతి, అక్రమం, దౌర్భాగ్యం, అసాధారణ మైన చర్యలకు మచ్చుతునక అని తుమ్మల అన్నారు. గతంలో ఇక్కడ ఐదేండ్లు ఎమ్మెల్యేగా చేశాననీ ఇలాంటి చర్యలు తానెప్పుడూ చూడలేదన్నారు. నలభై ఏండ్ల



రాజకీయంలో ఇలాంటి చర్యలు చూడలేదన్నారు. ఇలాంటి నాయకులున్నారని అందుకే వీరితో కలిసి నడవలేకనే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరామని తుమ్మల అన్నారు. మీ ఓట్లు అన్నీ కాంగ్రెస్‌కు వేసి గెలిపించాలనీ, డిసెంబర్ మూడో తేదీన మీ పీడ విరగడ అవుతుందన్నారు. వైద్య రంగంలో పనిచేసే వివిధ విభాగాల సిబ్బంది కొన్ని సమస్యలపై అడిగా రనీ, కమ్యూనిటీ హాల్స్, ఇంటి స్థలాలు అడిగారు. న్యాయంగా మీకు సంక్షేమం అందాల్సిందే.. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో మీకు న్యాయం జరుగుతుందని తుమ్మల తెలిపారు.

## వాళ్ల తాతలున్నా మీ ప్లాట్లు మీకు అప్పగిస్తాం: పొంగులేటి

**డిసెంబర్ 3న తుమ్మల** గెలిచిన తరువాత ఖమ్మంలోని ప్రయివేటు వైద్యులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని పొంగులేటి అన్నారు. ఎంత మంది డాక్టర్ల ప్లాట్లు ఆక్రమణకు గురయ్యాయో ఆ అక్రమం వెనుక ఎవరున్నారో, పోలీసులున్నారా, మాజీ పోలీసు అధికారులున్నారా.. వారి నాయకులు న్నారా.. వారి తాతలున్నారా.. ఎవరున్నా సరే బరాబర్ న్యాయబద్ధంగా మీ ప్లాట్లు విడిపించి మీకు న్యాయం చేస్తామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయివేటు వైద్యులకు అభయం ఇచ్చారు. చాలా మంది వైద్యులు తమ ఆవేదన చెప్పుకోలేక పోతున్నా రన్నారు. మీకు మేమున్నాం..ఈ నెల 30న జరిగే పోలింగ్‌న కాంగ్రెస్‌కు ఓటు వేసి తుమ్మలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

## 30న మన బతుకులు మారే రోజు: డా.ప్రదీప్ కూరపాటి

**ఈ నెల30వ తేదీన** బాధితులుగా ఉన్న మనందరి బతుకులు మారే రోజుగా ఉండాలనీ, హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థుల్కైన తుమ్మల, పొంగులేటిని గెలిపించాని  పిల్లల వైద్య నిపుణులు, జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక కేతన్ దేశాయ్ యంగ్ లీడర్ అవార్డు గ్రహీత డా. ప్రదీప్ కూరపాటి అన్నారు. ప్రయివేటు వైద్యుల ఆత్మీయ సమ్మేళనానికి ఇంత మంది కదిలి రావడానికి కారణం జిల్లా ప్రజలకు అందరికీ తెలుసని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. ప్రదీప్‌కూరపాటి అన్నారు. ఒక్క పిలుపుతో ఇన్ని వందల మంది రావడం చాలా సంతోషకరమన్నారు. ఖమ్మంలో ప్రయివేటు వైద్యులపై నిర్బంధాలు న్యాయసమ్మతం కాదని డా.ప్రదీప్ అన్నారు. ఈ నెల 30 తర్వాత అన్ని విషయాలు వెల్లడవుతాయని అన్నారు. మన సమస్యల పరిష్కారానికి ఇద్దరు ప్రముఖుల్కైన తుమ్మల, పొంగులేటి ఉన్నారని అన్నారు. ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో 25వేల ఓట్లు మాకున్నాయని అన్నారు. 30వ తేదీన ప్రతీ ఒక్కరూ విధిగా గుర్తుంచుకుని హస్తం గుర్తుకు ఓటేసి తుమ్మల, పొంగులేటి ఇద్దరినీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. ఎం ఎఫ్ గోపీనాథ్ మాట్లాడుతూ..దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్, ఎంఐఎంలను బొందపెట్టాలని అన్నారు. ఈ మూడు దెయ్యాలను దేశంలో లేకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో అరాచక వాదులు పేట్రేగిపోతున్నారని డా.గోపీనాథ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వైద్య రంగానికి చెందిన జాగర్లమూడి ప్రసాద్, అనిల్, తదితరులు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలను తుమ్మల, పొంగులేటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మానుకొండ రాధాకిషోర్, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ప్రముఖ వైద్యులు విజయలక్ష్మి, డా. సుమంత్, డా. రవికుమార్ కుసుమరాజు, పలువురు వైద్యులు, పీఆర్వోలు, స్థంబాద్రి మెడికల్ అసోసియేషన్, పీఆర్వోల అసోసియేషన్, నర్సింగ్ సిబ్బంది, హోమియో, ఆయుర్వేద వైద్యులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.



# ఖమ్మం ఖిల్లా కూడా నేనే కట్టిన అని చెప్తాడెమో

- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్





ఖమ్మంలో ఒక పెద్ద మనిషి ఇక్కడ జరిగిన అభివృద్ధి మొత్తం నేనే చేసానని చెప్పుకుంటూ తిరుగుతున్నాడు.. ఇంక ఏం చెప్తాడో.. ఖమ్మం ఖిల్లా కూడా నేనే కట్టించిన అని చెప్తాడెమో అని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని 19వ డివిజన్ సంభాని నగర్, రఘునాధపాలెం మండలం వివి పాలెం గ్రామంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఅర్ నాయకత్వములో నేను ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండగా ఇదంతా నేనే అభివృద్ధి చేసానని మాట్లాడటం చూస్తే అతని మతి భ్రమించిందేమో అన్న అనుమానం కలుగుతుంది అని అన్నారు. ఇవాళ ఇంత పెద్ద ఎత్తున ఖమ్మం ను అభివృద్ధి చేసుకున్నాం.. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన కాబట్టి నాకున్న కసి, నాకున్న తపన వేరే వారికి ఉండదన్నారు. ఖమ్మం నియోజకవర్గం బావుండాలి.. అభివృద్ధి చెందాలి అని నిత్యం తపించి ఆ కల సాకారం చేసిన. ఖమ్మం నగరం తో పాటు రఘునాధంపాలెం మండలం కూడా బాగుండాలి అనుకున్న కాబట్టే ఇంత అభివృద్ధి చేసి మీ ముందు నిలిపిన అన్నారు.

ఖమ్మం నగరం.. రఘునాధపాలెం మండలం నాకు రెండు కళ్ళు లాంటివి.. నగరానికి అనుకుని ఉన్న వివి.పాలెం గ్రామం నేడు ఏ విధంగా ఉందో మీకు తెలుసు అని, మీ స్వీయ అనుభవంలోనే ఉందన్నారు. ఇక్కడ ఒకాయన చెప్తా ఉన్నాడు.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేను మంత్రి గా ఉంటే వేల కొట్లు నేను తీసుకొచ్చాం అని నిస్సుగ్గుగా చెప్తా ఉన్నాడు.. ప్రజలు ఆలోచన చేయాలి.. ఇది నేను ప్రభుత్వం లో ఉంటే అతను ఎలా తీసుకురాగలడు. కనీసం సర్పంచ్ కూడా కాదు కదా.. మరి నువ్వెలా చేశావయ్యా నిధులు ఢిల్లీ నుండి తీసుకొచ్చావా అని ప్రశ్నించారు. నువ్వు ఖమ్మం లో 2009 నుండి 2014 వరకు ఎమ్మెల్యే గా పని చేసావు కదా అప్పుడు ఉన్నాయా ఇవన్నీ.. రోడ్లు, సెంట్రల్ డివైడర్ లు, లకారం పార్క్, ఐటీ హబ్, గోల్లపాడు ఛానల్ అభివృద్ధి, పార్కులు, ఓపెన్ జిమ్ లు, ఇండోర్ స్టేడియం లు, ఆర్ ఓ బీ బ్రిడ్జి, పోలీస్ కమిషనరేట్, బస్ స్టాండ్, ఎన్ ఎస్ పీ వాక్ -వే లు, సుడా పార్క్, ఇవన్నీ ఉన్నాయా నువ్వు ఉన్నపుడు.. రాత్రికి రాత్రి అద్భుతాలు సృష్టించావా.. చెప్పాలన్నారు. నీది కేవలం పదవి వ్యామోహం, పదవి కాంక్ష మత్రేమే.. పైకి మాత్రం నాకు ఈ పదవులు అవసరం లేదు ప్రజల కోసమే అని భుకాయించడం దేనికి అన్నారు. ప్రజలను మభ్య పెడుతూ, మోసం చేయడం నీకే సాధ్యమని అభివృద్ధి నేనే చేసా. నిధులు నేనే తెచ్చా అని సిగ్గులేకుండా ఎలా చెప్పగలుగుతున్నరో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా అన్నారు.

---

## సీపీఐ(ఎం) త్యాగాల చరిత్రకు ఓట్లు వేయండి..





- డబ్బు సంచులు, అవకాశవాదులను ఓడించండి.
- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

అవకాశవాద రాజకీయాలు చేస్తున్న అభ్యర్థులను ఓడించి ఎన్నో త్యాగాలు చేసి ప్రజా పోరాటాలు చేస్తున్న భుక్యా వీరభద్రంను గెలిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. శుక్రవారం వైరా పట్టణంలో సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా వీరభద్రం నామినేషన్ సభను జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోపం స్పష్టంగా కనిపిస్తుందని, కమ్యూనిస్టులను బలహీన పరిచి అడ్డు అదుపు లేకుండా దోపిడీ చేయాలని బూర్జువా పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని, వారి డబ్బు మదం, అవకాశవాద రాజకీయాలను ఓడించాలని, ప్రజలు చారిత్రక నిర్ణయం తీసుకొని సిపిఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మిగతా పార్టీల అభ్యర్థులు ఇవాళ ఏ పార్టీలో ఉన్నారో, రేపు ఏ పార్టీలో ఉంటారో కూడా వారే చెప్పలేని పరిస్థితి ఉందని, ప్రజలను దోపిడీ చేసి సంపాదించిన డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసే వాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. సాగునీరు, పోడు పట్టాలు, గిరిజనుల హక్కులు సామాజిక న్యాయం కోసం పోరాటాలు చేస్తూ వైరా ప్రజల కోసం జైలు జీవితం గడిపిన ఘన చరిత్ర భూక్యా వీరభద్రంకు ఉందని, కార్పొరేట్లు, కమ్యూనిస్టులకు మధ్య జరిగే పోటీలో ప్రజల పక్షాన నిలబడే సిపిఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సింహం ఎప్పుడూ సింగిల్ గానే వస్తుందని, ఈ ఎన్నికల్లో సిపిఐ(ఎం) సింహం లాగా ముందుకు వస్తుందని, కమ్యూనిస్టుల సత్తా చాటాలనే ఖమ్మం జిల్లాలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నామన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిపిఐ(ఎం)కు మంత్రి పదవులు ఇస్తామనడం విడ్డూరంగా ఉందని, ప్రధాని పదవిని తృణప్రాయంగా వదిలేసిన చరిత్ర సిపిఐ(ఎం) పార్టీకి ఉందని గుర్తు చేశారు. బిజెపిని ఓడించాలనే లక్ష్యం కోసం అన్ని పార్టీలను ఐక్యం చేస్తున్నామని, తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్న స్థితిలోనే మునుగోడులో బిఆర్ఎస్ మద్దతు ఇచ్చామని, బిఆర్ఎస్ గొప్ప పార్టి అని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తెస్తుందని, ప్రజలకు మేలు చేస్తుందని కాదన్నారు. రాష్ట్రంలో 9 ఏళ్లుగా బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా పోరాటం చేసింది సిపిఐ(ఎం) మాత్రమేనని స్పష్టం చేశారు. సిపిఐ(ఎం) వేసే ప్రతి ఓటు ఆయుధం అని, బూర్జువా పార్టీలకు ముళ్ళు కర్రలాగా పని చేస్తుందని, వామపక్షాల అవసరాన్ని గుర్తించి నిరంతరం ప్రజల కోసం పనిచేసే భూక్యా వీరభద్రంను గెలిపించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ సభలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, కాసాని ఐలయ్య, ఐలూ జాతీయ నాయకులు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, పారుపల్లి ఝాన్సీ, మండల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కుందనపు నరేంద్ర, యాసా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతగుప్పలో హోమియోపతి మెడికల్ క్యాంపు



కెరటం న్యూస్ నవంబర్ 10 దుమ్ముగూడెం: మండల పరిధి మారుమూల ప్రాంతమైన చింత గుప్పలో శుక్రవారం ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని ఆ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా రోగులను పరీక్షించడంతో పాటు గ్రామస్తులకు అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా మందులను అందజేశారు అనంతరం సీజనల్ వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రమైన నీటిని త్రాగడానికి వినియోగించుకోవాలని తదితర సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ బాబు ఎస్ ఎన్ ఓ మెహబూబా తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్య గెలుపునకు ఆయన సతీమణి ప్రచారం



కెరటం న్యూస్ నవంబర్ 10 దుమ్ముగూడెం: భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపును కాంక్షిస్తూ ఆయన సతీమణి పొందేం పద్మ దుమ్ముగూడెం మండలంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా నడికుడి కాళికామాత అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు అనంతరం దుమ్ముగూడెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రైతులకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు కాపడతాయని తద్వారా ప్రజలు ఆర్థికంగా ముందడుగు వేస్తారని ఆమె ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు) నాయకులు బైరెడ్డి సీతారామారావు సీరపు అప్పల రెడ్డి పిలక వెంకటరమణారెడ్డి లంక శివ మద్ది కుమారి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి ఇర్పా రవి కుమార్ దొర నామినేషన్

కెరటం న్యూస్ నవంబర్ 10 దుమ్ముగూడెం : బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం శాసనసభకు అభ్యర్థిగా ఇర్పా రవి కుమార్ దొర శుక్రవారం భద్రాచలం ఆర్ డి ఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రంతోపాటు బీ ఫామ్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఇర్పా రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి సంబంధించిన నాకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకునిగా అవకాశం ఇచ్చి భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గుర్తించి బీఫామును ఇచ్చిన జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి గారికి, రాష్ట్ర అధ్యక్షులు సీఎం అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు వారు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి భద్రాచలం అభ్యర్థిగా గెలిచి వారికి కానుకగా ఇస్తానన్నారు. బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో పార్టీ గెలుపునకు కృషి చేయాలని రాబోయే రోజుల్లో బహుజనులదే రాజ్యం కాబోతోందని అతి తొందర్లోనే ఆర్ ఎస్ పి గారిని సీఎంగా చూసేందుకు ప్రతి ఒక్కరు కష్టాన్నయినా ఇష్టపడి పని చేయాలన్నారు. .ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్ రావు, జిల్లా ఈసీ మెంబర్ మార్కాపురం సీతారాములు, జిల్లా కార్యదర్శులు పూనెం నరేష్, ఇల్లందుల శేషవతారం, బిఎస్పి సీనియర్ నాయకులు వీసంపల్లి నరసింహారావు, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు సోడే వీరస్వామి, యూత్ అధ్యక్షులు కొప్పుల శేఖర్, నియోజకవర్గ కార్యదర్శి కొప్పుల రాంబాబు పాల్గొన్నారు.